క్లుప్తంగా

సుబ్బరాజు కుటుంబానికి పీవీఎల్ పరామర్శ


సుబ్బరాజు కుటుంబాన్ని పరామర్శించిన పీవీఎల్

కాళ్ల: పెదఅమిరం గ్రామ వైఎస్సార్ సీపీ నాయకుడు నడింపల్లి సుబ్బరాజు కుటుంబాన్ని వైఎస్సార్ సీపీ నాయకుడు, మాజీ డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు సోమవారం పరామర్శించారు. నడింపల్లి సుబ్బరాజు తండ్రి రామ్మూర్తిరాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. రామ్మూర్తిరాజు చిత్రపటానికి పీవీఎల్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలియజేశారు. ఈయన వెంట వేగేశ్న జయరామకృష్ణంరాజు, జవ్వాది కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

డ్రెయిన్‌పై మూతలు లేక ఇబ్బందులు


మూతలు లేకుండా ప్రమాదకరంగా ఉన్న డ్రెయిన్

నరసాపురం: స్థానిక బస్టాండ్ పక్కన ఉన్న డ్రెయినేజీ విషయంలో మున్సిపల్ అధికారులు చూపిస్తోన్న తీరు విమర్శలకు తావిస్తోంది. ఇటీవల డ్రెయిన్‌పై మూతలు తీసి శుభ్రం చేశారు. ఆ మూతలు యథాస్థానంలో పెట్టలేదు. అసలే శిథిలావస్థకు చేరిన ఈ డ్రెయిన్‌పై మూతలు పెట్టకపోవడంతో అటుగా వెళ్లే ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ ప్రాంతంలో తీవ్ర దుర్గంధం కూడా వెదజల్లుతోంది. మున్సిపల్ అధికారులు స్పందించి డ్రెయిన్‌పై మూతలు వేయాలని ప్రజలు కోరుతున్నారు.

పచ్చిరొట్ట సాగుతో భూమి సారవంతం


మొగల్తూరు నక్కావారిపాలెంలో పండిస్తున్న జీలుగ పంట

మొగల్తూరు: పచ్చిరొట్ట సాగుతో భూమి సారవంతం అవుతుందని వ్యవసాయాధికారి అబ్దుల్ రహీమ్ తెలిపారు. వ్యవసాయ శాఖ వేసవిలో పచ్చిరొట్ట విత్తనాలను సబ్సిడీపై అందిస్తున్నట్టు చెప్పారు. జీలుగు సాగు వల్ల అనేక ప్రయోజనాలున్నాయన్నారు. సార్వా సాగుకు ముందు చేలో పెరిగిన జీలుగును కలిపి దున్నితే నేలకు సారం పెరుగుతుందని, నేలకు నత్రజని, ఫాస్పేట్ అందుతాయని వివరించారు. నేల గుల్లగా మారి నేలలోకి నీరు ఇంకే గుణాన్ని పెంచడంతో నీటి నిల్వసామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. ఎరువుల వాడకాన్ని కూడా 15 శాతం తగ్గిస్తుందని వివరించారు. మొగల్తూరు మండలంలో దాళ్వా పంట పూర్తయిన తర్వాత ఎక్కువ మంది రైతులు జీలుగు సాగు చేశారు.

పశువులను రోడ్లపైకి వదిలితే చర్యలు

నరసాపురం: రోడ్లపైకి పశువులను వదిలితే చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు హెచ్చరించారు. స్థానిక మార్కెట్ ప్రాంతంలో పశువులు విచ్చలవిడిగా సంచరించడంతో ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడడంతోపాటు ప్రమాదాలు సంభవించడంపై ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. యజమానులు తమ పశువులను కట్టడి చేసుకోవాలని మైక్ ప్రచారం చేశామని, వారు తీరు మార్చుకోకపోతే పోలీసుల సహకారంతో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కొండలరాయుడి 16వ వార్షిక మహోత్సవాలు ప్రారంభం


అత్తిలిలో కొండలరాయుడు స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

అత్తిలి: స్థానిక గంటావారిపుంతలో కొలువై ఉన్న కొండలరాయుడు స్వామివారి ఆలయ 16వ వార్షికోత్సవాలు సోమవారం నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం స్వామివారి ఆలయంలో కలశస్థాపన పూజలు చేశారు. స్వామివారిని విశేషంగా అలంకరించారు. ఈసందర్భంగా హరే శ్రీనివాస కోలాట భజన కార్యక్రమం నిర్వహించారు. శ్రీస్వామివారి వార్షిక మహోత్సవాలు ఈనెల 20వ తేదీ వరకు జరుపుతున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకుడు గొట్టుముక్కల సత్యనారాయణ రాజు తెలిపారు. ఈనెల 18న స్వామివారికి రుద్రాభిషేకం, 19న కోలాట భజనలు, 20న అఖండ అన్నసమారాధన కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.

సూర్యుడి భగభగలు

- వేడిగాలులతో ఇబ్బంది పడుతున్న ప్రజలు
- వడదెబ్బ తగలకుండా జాగ్రత్త వహించాలంటున్న వైద్యులు


భీమవరంలో నిర్మానుష్యంగా ఉన్న రోడ్డు

భీమవరం: ఎండ తీవ్రత, వడ గాల్పులతో జనం విలవిల్లాడుతున్నారు. వర్షాలు విస్తారంగా కురవాల్సిన మృగశిరు కార్తెలో రోహిణి కార్తెను మించి వడ గాల్పులు ఉండడంతో జనం రోడ్లపైకి రావడానికి భయపడిపోతున్నారు. ఎండ తీవ్రత ఎలా ఉన్న ఉదయం 8 గంటలకే వడగాల్పులు వీచడంతో చాలా మంది ఇంటి నుంచి రావడానికి భయపడుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో బయటకు వచ్చే జనం గొడుగులు వేసుకుని చెవులకు వస్త్రాలు కట్టుకుని బయటకు వెళ్తున్నారు. ఎండ కారణంగా రోడ్లు నిర్మానుషాంగా మారుతున్నాయి. అత్యవసర పరిస్థితిల్లో ప్రయాణించే ప్రయాణికులు, వాహనదారులు వేడికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ద్విచక్రవాహనదారులు ఎండలో ప్రయాణించలేక చెట్లు నీడల్లో సేదతీరుతున్నారు. అలాగే ప్రయాణం మధ్యలో జ్యూసులు, మజ్జి, నిమ్మ సోడలు, శీతాల పానీయలు తదితర వాటిని సేవించి కొంత మేర సేదతీరుతున్నారు. ఎండలో చేసే పనులు నిలుపుదల చేసుకుంటున్నారు. అలాగే 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయట జనం సంచారం ఉండడం లేదు. ఎండ దెబ్బకు పగటి పూట చేయాలసి పనులు రాత్రులు చేసుకునే పరిస్థితి ఉంది. ఎండల తీవ్రత ఎక్కవగా ఉండడంతో వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు వహించాలని వైద్యులు సూచిస్తున్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో ఎండలో తిరగకూడదని, తప్పనిసరిగా వెళ్లవలసి వస్తే తలకు టోపి, లేదా టవల్ కట్టుకొవడం , గొడుగు వేసుకుని వెళ్లాలని వైద్యులు చెబుతున్నారు. మంచినీళ్లు అందుబాటులో ఉంచుకోవాలని, నలుపు రంగు,ముదురు రంగు దుస్తులు కాకుండా తెలుపు లేదా లేత రంగు కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. రోడ్లు మీద అమ్మే పానీయాలు(రంగుసీళ్లు),కూల్ డ్రింక్స్ తాగకూడదని, మాంసాహరం, మసాలతో తయారి చేసిన ఆహరం తినరాదన్నారు. ఆకు కూరలు, కూరగాయలతో తయారి చేసిన ఆహరం తీసుకొవాలని, పరిశుభ్రమైన నీరు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ, ఇంటిలో తయారి చేసే పండ్ల జ్యూసులు తాగాలన్నారు. మద్యం సేవించడం, పొగతాగరాదు మద్యం సేవించి ఎండలో ప్రయాణించడం మంచిది కాదన్నారు.


ఎండలో గొడుగుతో నడుచుకుని వెళ్తున్న మహిళ

వడదెబ్బ పట్ల అప్రమత్తంగా ఉండాలి



ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో వడ దెబ్బకు ప్రజలు గురికాకుండా ఉండేందుకు వారికి వడ దెబ్బ పై అవగహన కలిగి ఉండాలి. వడ దెబ్బకు గురైతే కళ్లు తిరిగిపడిపొవడం, శరీరం చేమటలు పట్టడం,స్పృహలో లేకపోవడం జరుగుతుంది. అలాంటి వ్యక్తిని ముందుగా నీడకు చేర్చి చల్లనీ నీళ్లతో శరీరాన్ని తుడవాలి. శరీరం సాధరణ స్థితికి వచ్చేవరకు తడి గుడ్డతో తుడుస్తూ చల్లగాలి తగిలేలా చూడాలి. ఉప్పు కలిపిన మజ్జిగ, కాని ఓఆర్ఎస్ ద్రవాణాన్ని తాగించాలి. నిర్లక్ష్యంగా చేయకుండా దగ్గరలోని ఆస్పత్రికి తీసుకు వెళ్లి వైద్యులకు చూపించాలి.

డాక్టర్ మాదిరెడ్డి స్వరాజ్యలక్ష్మి.

మావుళ్లమ్మకు బంగారం సమర్పణ

భీమవరం (ప్రకాశంచౌక్): భీమవరం పట్టణ ఇలవేల్పు మావుళ్లమ్మవారికి కలవపూడికి చెందిన సూర్యకాంతం 4 గ్రాముల బంగారం సమర్పించారు. వారికి ఆలయ సిబ్బంది అమ్మవారి ప్రసాదం, రసీదును అందజేశారు. ముందుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

త్యాగానికి ప్రతీక బక్రీద్

పాలకోడేరు: త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ అని గరగపర్రు ఎంపీటీసీ షేక్ పాపా సాహెబ్ అన్నారు. బక్రీద్ సందర్భంగా సోమవారం ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మండలంలోని గరగపర్రు, పాలకోడేరు పెన్నాడ, శృంగవృక్షం గ్రామాల్లో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

ఆకివీడు: మండలంలో సోమవారం బక్రీద్‌ను ముస్లిం సోదరులు అత్యంత ఘనంగా జరుపుకున్నారు. ఈద్‌గాహ్‌ల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. స్థానిక వైద్యులు ఎండీ. బిలాల్ నివాసంలో ఏర్పాటు చేసిన బక్రీద్ విందులో ఎమ్మెల్యే కనుమూరు రఘురామకృష్ణంరాజు పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.

చెరువులో నీరు నింపే పనుల పూర్తి

నరసాపురం: పట్టణంలో మున్సిపల్ మంచినీటి చెరువును నింపే పనులు పూర్తయ్యాయని మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ చెప్పారు. పంట కాలువకు నీటిని విడుదల చేయడంతో కాలువ నుంచి మోటార్ల ద్వారా చెరువులో నీటిని నింపే పనులు వారం రోజుల క్రితం ప్రారంభించామన్నారు. రోజుకు తొమ్మిది ఎంఎల్‌డీ సామర్థ్యం గల నీటిని చెరువులోకి నింపినట్టు చెప్పారు. చెరువులో ఇప్పుడు పూర్తిస్థాయిలో నీటి నిల్వలున్నాయని, ప్రస్తుత వర్షాకాలంలో ప్రజలకు శుభ్రమైన మంచినీటిని అందించడానికి అధికారులకు ఆదేశాలిచ్చామని తెలిపారు.

22న దేవల మహర్షి జయంతి

పెనుగొండ: మొట్టమొదటి వస్త్ర ప్రదాత, పరమ శివుని జ్ఞాన నేత్రం నుంచి ఉద్భవించిన దివ్య తేజోమయుడు, దేవాంగ మూల పురుషుడు దేవల మహర్షి జయంతి మహోత్సవాన్ని ఈ నెల 22న వైభవంగా నిర్వహించాలని జాతీయ చేతి వృత్తుల ఐక్య వేదిక పార్టీ జిల్లా అధ్యక్షుడు అల్లాడ సూర్య భాస్కరరావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి ప్రాంతంలోనూ కమిటీ సభ్యులు బాధ్యతలు తీసుకొని భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

దేవస్థాన వ్యవసాయ భూమి బహిరంగ వేలం


వేలం పాట నిర్వహిస్తున్న దృశ్యం

భీమవరం (ప్రకాశంచౌక్): భీమవరం పట్టణంలోని గునుపూడిలో పంచారామ క్షేత్రం శ్రీ సోమేశ్వర జనార్థన స్వామి వార్ల దేవస్థానం నందు సోమవారం 52.79 ఎకరాల వ్యవసాయ భూమి 3 ఏళ్ల కాలపరిమితికి వేలం పాట నిర్వహించారు. బహిరంగ వేలం పాటలో రూ.16,69,000 ఆదాయం వచ్చిందని ఈఓ డి.కృష్ణంరాజు తెలిపారు.

కేన్సర్ పట్ల అప్రమత్తత అవసరం

ఉండి: కేన్సర్ పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ గట్టిం మాణిక్యాలరావు కోరారు. సోమవారం ఉండి లయన్స్ క్లబ్ ఆడిటోరియంలో క్లబ్ ఆధ్వర్యంలో రొమ్ము కేన్సర్ పరీక్షా ఉచిత శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి సుమారు 150 మంది హాజరై పరీక్షలు చేయించుకున్నారు. క్లబ్ సభ్యుడు సాగిరాజు సాంబరాజు దంపతుల ఆర్థిక సహకారంతో కార్యక్రమ నిర్వహణ, రోగులకు అవసరమైన మందులు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన గవర్నర్ మాట్లాడుతూ ప్రస్తుతం కేన్సర్ రోగుల సంఖ్య పెరగడం ఆందోళనకరంగా ఉందని అన్నారు. ప్రజలు ఎప్పటికప్పుడు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తే రోగాలను ముందుగానే పసిగట్టి వాటి నివారణకు తగిన వైద్యం అందించవచ్చునన్నారు. అలాగే ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసిన సమయంలో ప్రజలు వాటిని వినియోగించుకుని లబ్ధి పొందాలని సూచించారు. కేన్సర్‌పై అవగాహన కార్యక్రమం, ఉచిత పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయడంపై చాలా సంతోషంగా ఉందని క్లబ్‌ను ఆయన అభినందించారు. జిల్లా గవర్నర్ ఏరియా రిప్రజెంటేటివ్ మాదిరెడ్డి కృష్ణకుమారి మాట్లాడుతూ కేన్సర్‌ను ముందుగానే పసిగడితే వైద్యుల సూచనలు, సలహాల మేరకు దానిని నివారించుకోవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో కన్నెగంటి రూత్‌కళ, రుద్రరాజు నరసరాజు, మణిపాల్ ఆసుపత్రి ఏరియా కోఆర్డినేటర్ వినోద్, సత్తి బ్రహ్మారెడ్డి, బీ హరనాధరాజు, పాలతీర్థపు నర్సింగరావు, గాదిరాజు వెంకటేశ్వరరాజు, కాగిత మహంకాళి, బొండాడ కేశవరావు, గొట్టుముక్కల రాము, బుద్ధరాజు సుబ్బరాజు, కలిదిండి సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.


కేన్సర్ వైద్యశిబిరంలో మాట్లాడుతున్న లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ మాణిక్యాలరావు

వీరపేరంటాలమ్మ ఆలయంలో చీరల వేలం

ఉండి: మండలంలోని వెలివర్రు వీరపేరంటాలమ్మ అమ్మవారి దేవస్థానంలోని చీరలు, రవికెలు, దుకాణం తదితరాల కొరకు సోమవారం వేలం నిర్వహించారు. ఆలయ ఈవో సాగి రంగరాజు ఆధ్వర్యంలో ఈ వేలం పాటలు జరిగాయి. ఇందులో అమ్మవారికి భక్తులు సమర్పించే చీరలు, రవికెలు వేలం ద్వారా రూ.2.64 లక్షల ఆదాయం లభించినట్లు ఈవో తెలిపారు. గత ఏడాది కంటే ఈసారి రూ.1.09 లక్షలు అధికంగా లభించిందన్నారు. అదేవిధంగా అమ్మవారి ఆలయ ప్రాంగణంలో దుకాణానికి రూ.3.01 లక్షలకు వేలంను దక్కించుకున్నారు. గత ఏడాదికంటే అధికంగా రూ.41 వేలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. అమ్మవారి చెరువుగట్టుపై వున్న కొబ్బరిచెట్లను గత ఏడాది రూ.7300 ధరకు వేలం వేశారు. కాగా అమ్మవారి ఆలయంలోని కొబ్బరి చెక్కలు, షామియానా దుకాణం నిర్వహణ వేలం వాయిదా వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన భక్తులు, వెలివర్రు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.


పేరంటాలమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో వేలం నిర్వహిస్తున్న అధికారులు

నియోజకవర్గ అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేద్దాం

భీమవరం: భీమవరం నియోజకవర్గ అభివృద్ధికి కలిసికట్టుగా పని చేద్దామని పేదల పక్షపాతిగా కొనసాగుదామని కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కుశాఖల సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ అన్నారు. సోమవారం భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) మర్యాద పూర్వకంగా కలిసిన సందర్భంగా శ్రీనివాసవర్మ మాట్లాడారు. గెలుపు మనపై మరింత బాధ్యతను పెంచిందని, సమష్టి కృషితో అందరికీ సమన్యాయం చేద్దామని, సమస్యల పరిష్కారానికి ప్రణాళిక రూపొందిద్దామని చెప్పారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ ఎన్నికల్లో జనసేన, బీజేపీ, టీడీపీ కూటమి చేసిన వాగ్దానాలు అమలు చేస్తూ గ్రామీణాభివృద్ధికి పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.


భీమవరంలో కేంద్రమంత్రి శ్రీనివాసవర్మను కలసిన ఎమ్మెల్యే అంజిబాబు

పోలీస్ స్టేషన్‌కు శాశ్వత భవనం కేటాయించాలి


నిరుపయోగంగా ఉన్న పాల శీతలీకరణ కేంద్ర భవనం

- నిరుపయోగంగా ఉన్న పాల శీతలీకరణ కేంద్ర భవనాన్ని కేటాయించాలని వినతి

యలమంచిలి: యలమంచిలిలో పోలీస్ స్టేషన్ ఏర్పాటుచేసి నాలుగు దశాబ్దాలు గడచినా నేటికీ సొంత భవనం లేదు. మండల వ్యవస్థ ఏర్పడిన నాటి నుంచీ అద్దె భవనాల్లోనే పోలీస్ స్టేషన్ నిర్వహిస్తున్నారు. మండల కేంద్రానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం లేకపోవడం, పోలీస్ స్టేషన్ కూడా యలమంచిలి సెంటర్‌కు కిలో మీటరు దూరంలో ఉన్న హైస్కూల్ వెనుక ఉండుటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆటోలు కూడా యలమంచిలి సెంటర్‌లోనే ఆగిపోతున్నాయి. అక్కడ నుంచి పోలీస్ స్టేషన్‌కు నడచివెళ్లడం కష్టమవుతందని, స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద నిరుపయోగంగా ఉన్న పాల శీతలీకరణ కేంద్రాన్ని పోలీస్ స్టేషన్‌కు కేటాయించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజలందరికీ అందుబాటులో ఉన్న ఈ భవనానికి 100 మీటర్ల పరిధిలోనే మండల పరిషత్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, డ్వాక్రా భవనం ఉన్నాయి. పోలీస్‌స్టేషన్‌ను కూడా ఇక్కడకు తరలిస్తే మండల కేంద్రానికి రెండు, మూడు పనులు మీద వచ్చే ప్రజలకు ప్రభుత్వ భవనాలన్నీ ఒకేచోట ఉండుటతో సమయం, ధనం కూడా ఆదా అవుతాయి. పైగా పాలశీతలీకరణ కేంద్రం భవనం ఖాళీగా ఉండుటతో స్థానికులు డంపింగ్ యార్డుగా వాడుతున్నారు. దీంతో భవనం శిథిలావస్థకు చేరుకుంటుంది. అధికారులు స్పందించి ఈ భవనాన్ని పోలీస్‌స్టేషన్‌కు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

గురువుల ఆశీస్సులు అందరికీ ఉండాలి

ఆకివీడు: గురువుల ఆశీస్సులు అందరికీ ఉండాలని, దత్త పీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామీజీ సేవలు ప్రపంచ వ్యాప్తంగా వ్యాపించడం, శిష్యులు ఏర్పడటం అభినందనీయమని కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అన్నారు. స్థానిక దత్త క్షేత్రంలో సోమవారం స్వామీజీ పుట్టిన రోజు వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. హోమంలో పాల్గొని పూర్ణాహుతి చేశారు. ఆలయంలో భజన మండలులకు చెందిన మహిళలు 2 లక్షల లలితా పారాయణం చేయడం పట్ల ఆయన అభినందించారు. దత్తాత్రేయ, పంచముఖ ఆంజనేయస్వామి, అన్నపూర్ణమ్మ విగ్రహాల్ని దర్శించుకున్నారు. కార్యక్రమంలో దత్త క్షేత్ర కార్యదర్శి కె.కృష్ణమూర్తి, కౌన్సిలర్ కిమిడి అరుణ కుమారి, దత్త సేవకులు, బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ

ఆకివీడు: దత్త పీఠాధిపతి సద్గురు గణపతి సచ్చిదానంద స్వామీజీ 82వ పుట్టిన రోజు సందర్భంగా సోమవారం స్థానిక దత్త క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దత్త హోమం, గాయత్రీ, ధన్వంతరి, కుమార గణపతి పూజ, లలితా హోమం, పూర్ణాహుతి జరిపారు. మహిళలు లలితా పారాయణం చేశారు. దత్త క్షేత్ర కార్యదర్శి కంభంపాటి త్రినాథ కృష్ణమూర్తి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


స్థానిక దత్త క్షేత్రంలో లలితా పారాయణం చేస్తున్న మహిళలకు అభివాదం చేస్తున్న కైకలూరు ఎమ్మెల్యే కామినేని

మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు

తాడేపల్లిగూడెం (టీఓసీ): బక్రీదు త్యాగానికి ప్రతీకగా నిలుస్తుందని మసీద్ ఇమామ్ మొహమ్మద్ అన్వర్ హస్మి తెలిపారు. పట్టణంలో సోమవారం ముస్లింలు భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగను నిర్వహించారు. ఉదయం నుంచి మసీదుల్లో బక్రీదు ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఇమామ్ మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగానికి, అంకిత భావానికి నిదర్శనం అన్నారు. ప్రపంచ మానవళి సుఖ శాంతులతో సోదర భావంతో మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ కలిసి మెలసి జీవించాలని ఆకాంక్షించారు. దైవాజ్ఞ ప్రకారం తోటివారితో స్నేహం, ప్రేమ పెంపొందించుకొని, అల్లాపై నమ్మకాన్ని, విశ్వాసాన్ని కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మసీద్ అధ్యక్షుడు షేక్ రఫత్, కార్యదర్శి సర్దార్ ఖాన్, రఫీ, షేక్ వలి, రిజ్వాన్, ఆటో వల్లి, బాబర్ బాయ్, లాల్ బాషా, షకీల్, సర్తాజ్, రబ్బాని, షాజహాన్, ఎస్‌కే నౌషాద్ మొహిద్దీన్, యువకులు, పిల్లలు పాల్గొని ఒకరినొకరు ఈద్ ముబారక్ అంటూ ఆలింగనాలు జరిపారు. చిన్న మసీద్, మెట్ట మదీనా మసీద్, బాలాల్ మసీద్, కుబా మసీద్, వీకర్స్ కాలనీ మసీద్‌లలో ఈద్ నమాజులు నిర్వహించారు.


మసీదులో ప్రార్థనలు చేస్తున్న ఇమామ్

కృష్ణపరమాత్మకు పంచామృతాభిషేకాలు



తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలో జ్యేష్ఠ శుద్ధ ఏకాదశి పురస్కరించుకుని రామచంద్రరావుపేటలోని కృష్ణ యోగ ధ్యాన మందిరంలో కృష్ణపరమాత్మకు సోమవారం ఉదయం ఆలయ అర్చకులు ఆదూరి సాయి కిరణ్‌చే పంచామృతాలతో అభిషేకాలు, సహస్రనామార్చనలు జరిగాయి. స్వామి వారిని విశేషంగా అలంకరించారు. నూతన పట్టు వస్త్రాలు, పుష్పమాలలు సమర్పించారు. సామూహిక భగవద్గీత పారాయణంలో మహిళా భక్తులు పాల్గొన్నారు. మందిర కార్యదర్శి ఇందుకూరి మోహన్‌రాజు పర్యవేక్షించారు.

లయన్స్ క్లబ్ సేవలు మరువలేనివి


లయన్స్ క్లబ్ సభ్యులను అభినందిస్తున్న ఎమ్మెల్సీ

తాడేపల్లిగూడెం (టీఓసీ): తాడేపల్లిగూడెం పట్టణంలో లయన్స్‌క్లబ్ సేవలు మరువలేనివని పలువురు వక్తలు కొనియాడారు. పట్టణంలోని ఛాంబర్ ఆఫ్ కామర్స్‌లో సోమవారం లయన్స్‌క్లబ్ ఆఫ్ తాడేపల్లిగూడెం నూతన కార్యవర్గం 2024–25 సంవత్సరానికిగాను ప్రమాణ స్వీకారోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్ ముఖ్యఅతిథిగా హాజరైయారు. నూతన అధ్యక్షుడిగా చార్టెడ్ అకౌంటెంట్ వీవీఎన్ లక్ష్మీనారాయణ, కార్యదర్శిగా చిన్నం జగదీష్, కోశాధికారిగా భీమవరపు మహాలక్ష్మిలు ప్రమాణ స్వీకారం చేశారు. పది మంది పేద కుటుంబాలకు బియ్యం, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ గట్టిం మాణిక్యాలరావు, రీజియన్ చైర్‌పర్సన్లు మదన్మోహన్ అగర్వాల్, పేరిచర్ల మురళీకృష్ణంరాజు, ఎలక్టెడ్ రీజియన్ చైర్‌పర్సన్ సత్యనారాయణ, జోన్ చైర్ పర్సన్ సుంకర శ్రీనివాస్, దాట్ల లక్ష్మీపతి రాజు, గ్రంధి సత్యనారాయణ, డాక్టర్ ఎల్ఎస్‌వీ నాగేశ్వరరావు, హరిబాబు, పచ్చా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.